# ప్రవర్తనను పెంపొందించేది.. బుద్ధి కుశలతను విస్తరించేది




## ఏప్రిల్ 20 తరువాయి...

**విద్యా తత్వ శాస్త్రం**

- తత్వం అనే పదం తత్, త్వమ్ అనే రెండు సంస్కృత పదాల కలయిక. తత్ అంటే దానిని, త్వమ్ అంటే నీవు అని అర్థం. తత్వ శాస్త్రం అంటే నిన్ను నువ్వు తెలుసుకోవడం. దానిని (తత్) అంటే ఈ విశ్వాన్ని తెలుసుకోవడం. తత్వమ్ అనే పదాన్ని 'రహస్యం' అని పేర్కొంటారు. అంటే విశ్వంలోని రహస్యాలను తెలుసుకోవడం.
- తత్వశాస్త్రాన్ని దర్శనం అని కూడా అంటారు. ఇది దృశ్య అనే పదం నుంచి వచ్చింది. అంటే ప్రత్యక్షంగా చూడటం లేదా అంతర్బుద్ధి అనుభవాలు.
- దర్శనం అంటే విమర్శనాత్మకంగా వివరించడం లేదా తార్కికంగా సమీక్ష లేదా పరస్పర సంబంధం.
- దీన్ని ఆంగ్లంలో Philosophy అంటారు. ఇది ఫిలోస్ (స్నేహం), సోఫియా (జ్ఞానం) అనే రెండు గ్రీకు పదాల కలయిక.

**తత్వశాస్త్రంలోని ముఖ్య శాఖలు**

- ఇందులో మూడు శాఖలు ఉన్నాయి.
  1. జ్ఞాన శాస్త్రం-Epistomolgy
  2. విలువల శాస్త్రం- Axiology
  3. అది భౌతిక శాస్త్రం- Meta physics

**తత్వవేత్తలు**

1. స్వామి వివేకానంద
2. మహాత్మాగాంధీ
3. జిడ్డు కృష్ణమూర్తి
4. గిజూభాయ్
5. జాన్‌డ్యూయి
6. రూసో 7. ఫ్రోబెల్
8. మరియా మాంటిస్సోరి
9. అంబేద్కర్

**స్వామి వివేకానంద**

- ఇతన్ని నరేంద్రనాథ్ దత్త అని పిలిచేవారు.
- అన్ని రంగాల్లో ఆయనకు ఆయనే పోటీ అనిపించుకున్న వ్యక్తి
- రామకృష్ణ పరమహంస ఇతని గురువు.
- భారతీయాత్మను సమగ్రంగా అవగాహన చేసుకోవాలంటే ఇతని బోధనలు మాత్రమే అధ్యయనం చేయాలి.
- ఆయన ప్రవచించిన ప్రతి వాక్యం నిర్మాణాత్మకమైనది. -రవీంద్రనాథ్ ఠాగూర్
- మానవ సేవే మాధవ సేవ అని భావించారు.
- అన్ని మతాలు మానవ శ్రేయస్సు కోసం నిర్మితమైనవి.
- వ్యక్తిలో నిగూఢీకృతమై ఉన్న దైవత్వాన్ని వెలికి తీసి అతడిని దైవ సమానంగా చేయడమే విద్యా పరమార్థం.
- విద్య అంటే- ఏ విద్య ద్వారా ప్రవర్తన పెంపొందుతుందో, మానసిక బలం పెరుగుతుందో, బుద్ధి కుశలత విస్తరిస్తుందో తద్వారా వ్యక్తులు తమ కాళ్లపై తాము నిలబడగలుగుతారో అదే విద్య.
- విద్య అందరి హక్కు
- ప్రజలు పేదరికంలో, అజ్ఞానంలో మగ్గినంత కాలం విద్య అనే పదానికి అర్థం లేదు.
- ప్రతి పేదవాడికి విద్య రావాలి.
- ఇంటింటికి తిరిగి మత బోధన చేయడమే కాదు సన్యాసులు కూడా విద్యా బోధన చేయాలి.

**విద్యా లక్ష్యాలు**

- ఆత్మ విశ్వాసాన్ని కల్పించడం
- శ్రద్ధ, తనను తాను గౌరవించుకొనే ఆతావధానం
- నైతికమైన శీల నిర్మాణం
- ఆచరణాత్మకత అనేది జీవితానికి విద్య పునాది కావాలి
- విశ్వ మానవ సౌభ్రాతృత్వం
- పుస్తక పఠనం విద్య కాదు.
- వృత్తి విద్య చాలా ప్రధానమైనదని పేర్కొన్నారు.
- పిల్లవాడి సమగ్ర అభివృద్ధికి వీలుగా విద్యా ప్రణాళిక ఉండాలి.
- భాషాబోధన సంస్కృతం, ఇంగ్లిష్ కూడా నేర్చుకోవాలి.
- చరిత్ర, భూగోళశాస్త్రం, ఆర్థిక శాస్త్రం, గృహ విజ్ఞానం, మనస్తత్వ శాస్త్రాలను బోధించాలి.
- ఇతని బోధనా పద్ధతుల్లో వేదకాల విధానాన్ని సమర్థించారు. అంటే ఏకాగ్రత, బ్రహ్మచర్యం, శ్రద్ధ, చర్చ మొదలైనవి.
- ఉపాధ్యాయుని పాత్రను పేర్కొంటూ విద్యార్థిపై గురువు తనదైన ప్రత్యేక ప్రభావాన్ని కలిగిస్తాడు. అందువల్ల ఉపాధ్యాయుడు తన వృత్తికి అంకితం కావాలి.
- స్త్రీ విద్యను పేర్కొంటు స్త్రీలు ప్రపంచానికి ఆదర్శవంతంగా ఉండాలి, గృహాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకోవాలి.
- స్త్రీకి విద్య లేనినాడు కుటుంబం కాని, దేశం కాని, జాతి కాని జగృతం కాదు.

**మహాత్మాగాంధీ**

- వృత్తి విద్య కోసం దక్షిణాఫ్రికా వెళ్లి రాజకీయ స్వాతంత్ర్యాన్ని సంపాదించడానికి అవసరమైన సత్యాగ్రహం అనే ఆయుధాన్ని కనుగొన్నారు.
- ఇతని జీవిత తత్వంలో దైవం పట్ల విశ్వాసం, సోదర భావం, సత్యం, అహింస, ప్రేమ, సమాజ సేవ అనేవి ప్రధాన పాత్ర వహిస్తాయి.
- అన్ని వర్గాల ప్రజలు విద్యావంతులై సమాజాన్ని చీడపురుగులా తొలిచివేస్తున్న దోపిడీ వ్యవస్థకు మంగళహారతి పాడాలి.
- పాశ్చాత్య సంస్కృతి నీతి మరుగున పడింది.
- విద్య అంటే వ్యక్తిలోని శారీరక, మానసిక, ఆధ్యాత్మిక, అత్యున్నత అంశాలను సమీకృతంగా వెలికితీయడం.
- తన విద్యా ప్రణాళికలో శారీరక అభివృద్ధికి కావాల్సిన క్రీడలు, క్రియలు, నిర్మాణాత్మక కార్యక్రమాలు ఉండాలి.
- ప్రజ్ఞా అభివృద్ధిని పేర్కొంటూ మానసిక పరిపక్వతతో పాటు శారీరక అభివృద్ధి, సమాజ పరిసరాలను అవగాహన చేసుకొనే పరిజ్ఞానమే ప్రజ్ఞ.

**బోధనా పద్ధతులు**

- కృత్యాలు, అనుభవాల ద్వారా 'వృత్తి ద్వారా లేదా చేతి పని కేంద్రంగా బోధన ఉండాలి. ఉపన్యాస పద్ధతి, చర్చా పద్ధతి, ప్రశ్నా పద్ధతిని సమర్థించాలి.
- విజ్ఞానాన్ని ముక్కలు ముక్కలుగా విడదీయరాదు.
- గాంధీజీ ఉపాధ్యాయుడిగా కూడా పని చేశారు.
- వృత్తికి అంకితమైన ఉపాధ్యాయులే జాతికి అవసరం.
- క్రమశిక్షణను పేర్కొంటూ మన జీవన విధానంలో ప్రతి అంశంలో క్రమశిక్షణ అవసరం.
- స్త్రీ విద్య: సమాజ ప్రగతికి దోహదపడుతుంది. అందువల్ల ప్రాథమిక విద్యతో పాటు వారికి ఇంటి వ్యవహారాలు, పిల్లల పెంపకంలో కూడా శిక్షణ ఇవ్వాలి.
- గాంధీజీ విద్యా తత్వానికి దర్పణం బేసిక్/వృత్తి విద్య/ప్రాతిపదిక విద్య/వార్ధా విద్య.
- ప్రాతిపదిక విద్య ముఖ్య లక్ష్యాలు:

ఎ. **స్వయం పోషక లక్ష్యం**- 'Earn while learn' అంటే ప్రతి విద్యార్థికి విద్య అనేది పని బీమాగా ఉండాలి.

బి. **సాంస్కృతిక లక్ష్యం**- విద్య అనే వాహనం సంస్కృతి అనే ప్రయాణికుడిని తీరం అనే స్టేషన్లకు నిరంతరం చేరవేస్తూ ఉంటుంది.

సి. **శీల నిర్మాణ లక్ష్యం**- కేవలం నైపుణ్యాలు, అలవాట్లు, ప్రవర్తన వైఖరులు ఉండటమే కాకుండా నైతిక, ఆధ్యాత్మిక అంశాలు కూడా ఉండటమే.

- సంపద పోతే ఏదో ఒకరోజు తిరిగి సంపాదించవచ్చు. ఆరోగ్యం క్షీణిస్తే సరి చేసుకోవచ్చు, కానీ కొంత కోల్పోయినట్లు, శీలం పోతే తిరిగి రాదు. అప్పుడు అన్ని కోల్పోయినట్టే.

డి. సర్వతోముఖాభివృద్ధి

ఇ. పౌరసత్వ శిక్షణ

**జిడ్డు కృష్ణమూర్తి**

- 1893, మే 11న ఏపీలోని మదనపల్లెలో జన్మించాడు.
- ఇతన్ని అనిబీసెంట్ దత్తత తీసుకొని ప్రపంచానికి ఒక వెలుగు రేఖ కాగలడు అని పేర్కొన్నారు.
- విద్యా రంగంలో ప్రస్తుతం వ్యాప్తిలో ఉన్న అనేక సమస్యలను పరిశీలించి వాటికి పరిష్కార మార్గం కనుగొనాలని ప్రయత్నించారు.
- వ్యక్తిలో ప్రేమ, మంచితనాన్ని గొప్పగా వికసింపచేయడంలో సహాయపడేదే విద్య.
- మదనపల్లెలో రిషివ్యాలి ప్రాంతంలో దిగంతర్ అనే విద్యా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు.
- వీరి విద్యా తత్వం ప్రకారం విద్య అనేది రెండు రకాలు.

ఎ. గురువుతో విద్య- ఇది జీవన ఉపాధి కల్పిస్తుంది.

బి. గురువులు లేని విద్య- జ్ఞానాన్ని, మానసిక వికాసాన్ని పెంచుతుంది.

- విద్యార్థులు కేవలం ఉపాధ్యాయుల ఆలోచన వైఖరులకు నకిలీ కాపీలుగా మాత్రమే తయారవుతున్నారు.
- విద్య అంటే భయం లేకుండా స్వతంత్రంగా ఆలోచించడగలగటం. భయం ఉన్నచోట ప్రేమ ఏర్పడదు. ప్రేమ భావం ఉన్నప్పటికీ శాంతి ఏర్పడుతుంది.
- ఉపాధ్యాయ, విద్యార్థుల మధ్య సంబంధాన్ని పేర్కొంటు ఆధ్యాపకత్వం అంటే సమాచారాన్ని అందించడమే కాదు. తెరచి చూసే లేదా విచారణ చేసే మనసును విద్యార్థిలో అభివృద్ధి చేయడం.

**గిజూభాయ్**

- గిజూభాయ్ అంటే గిరిజా శంకర్ బదేఖా.
- సూరత్‌లో వానర పరిషత్, అక్షర జ్ఞాన యోజన ప్రారంభించారు.
- మాంటిస్సోరి పద్ధతిలో నవీన బోధనకు శ్రీకారం చుట్టారు.
- ఇతని ఆలోచనలు విద్యా విధానంలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టాయి.
- బాలల మనస్తత్వం ప్రకారం వారిని పెంచడం, శిక్షణ ఇవ్వడం ప్రేమ పూర్వకంగా వాత్సల్యంతో చూడటమే.
- వ్యక్తి వికాసం అనేది స్వ, పర తేడాలతో మొదలవుతుంది.
- విద్యావేత్తగా ఇతను సుప్రసిద్ధులు
- గుజరాత్‌లో దక్షిణామూర్తి అనే విద్యా సంస్థను స్థాపించి నూతన ప్రయోగాలను కొనసాగించడంతో గుజరాత్ రాష్ట్రం ఉత్తమ విద్యావేత్త అని పేర్కొంది.
- ప్రతి విద్యార్థిలోని అంతర్గత శక్తులను వెలికి తీయాలి.
- **ఇతని గ్రంథాలు:** పగటికల, మాష్టారు
- పాఠాలు వినకుండా పిల్లలు అల్లరి చేయటానికి కారణం టీచర్ నచ్చకపోవడం. అందుకే బోధనా విధానం దృష్ట్యా సరైనవి అనిపించే కథలను చెప్పాలి.
- పిల్లలను తప్పులు చేయనివ్వాలి. సరిద్దికూడదు.
- ఉపాధ్యాయుడు ఉద్ధండ పండితుడు కాకపోయినా పర్వాలేదు, కానీ పిల్లలను ఆదరించి వారి వ్యక్తిత్వ వికాసానికి తగిన కృషి చేసే వారిగా ఉండాలి.

**జాన్‌డ్యూయి**

- ఇతను తత్వశాస్త్రాన్ని విద్యా సిద్ధాంతం అని పేర్కొన్నారు.
- భౌతిక వాదానికి అధి భౌతికశాస్త్రం మూలం అనే వ్యాసాన్ని రాశారు.
- 1896లో ఆదర్శ ప్రయోగాత్మక పాఠశాల చికాగోలో స్థాపించారు.
- పిల్లవాడు పని చేస్తూ నేర్చుకోవాలి.
- ఉపన్యాస పద్ధతికి ప్రాముఖ్యం లేదు.
- ప్రయోగాత్మక పద్ధతి- ఆగమన, నిగమన పద్ధతులు, తార్కిక పద్ధతి మొదలైనవి. (సామాన్య శాస్త్రం, గణిత శాస్త్రాలకు)
- నాటకీయ పద్ధతి- సమస్యా పరిష్కార పద్ధతి- సాంఘికశాస్త్రానికి వినియోగించాలి.
- జాన్‌డ్యూయి విధానంలో శాస్త్రీయ పద్ధతులు- సైన్స్, మ్యాథ్స్‌కు ఉపయోగించాలి.
- స్వేచ్ఛా వాతావరణంలో మాత్రమే క్రమశిక్షణ సాధ్యం
- ఇతను వృత్తి విద్యను ప్రవేశపెట్టి ప్రత్యేక శిక్షణను కూడా అందించారు.
- **విద్యా ప్రక్రియలు:** ఇది మూడు రకాలు
- **ఎ. ఏకధృవ ప్రక్రియ:** ఉపాధ్యాయ కేంద్రీకృతంలో మాత్రమే ఉండి విద్యార్థి కేంద్రీకృతం కాకుండా ఉండటం.
- **బి. ద్విధృవ ప్రక్రియ:** ఉపాధ్యాయుడు విద్య తొలి రూపం అయితే, విద్యార్థి అంతిమ రూపం.
- ఇద్దరి మధ్య జరిగే పరస్పర అంతఃశ్చర్యల ఫలితమే అభ్యసనం అని ఈ అభ్యసనం ఆశించిన లక్ష్యాలను పూర్తి చేయగలిగితే అదే విద్య.
- ద్వి ధృవ ప్రక్రియనే పరస్పర ప్రక్రియ అంటారు - జాన్ ఆడమ్స్
- త్రిధృవ ప్రక్రియ/త్రిమితీయ ప్రక్రియ: పరస్పర చర్యలు అనేవి మూడు రకాలుగా ఉంటాయని సూచించారు. అవి.. 1. ఉపాధ్యాయుడు- విద్యార్థి, 2. విద్యార్థి- విద్యార్థి, 3. విద్యార్థి- సమాజం/పరిసరం
- విద్యార్థి కరికులమ్, పాఠ్య పథకం, పాఠ్యాంశ బోధనా విషయం మొదలైన వాటిలో సంబంధాలను కలిగి ఉంటాడు.
- అందువల్ల త్రి ధృవ ప్రక్రియ అంటే గతిశీల ప్రక్రియ - జాన్ డ్యూయి.

దుర్గాప్రసాద్
ఫ్యాకల్టీ,
ఏకేఆర్ స్టడీ సర్కిల్,
వికారాబాద్



### విద్య, ఉద్యోగ సమాచారం

**బీఎస్ఎఫ్‌లో...**

**బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 2
- పోస్టులు: ఇన్‌స్పెక్టర్ (లైబ్రేరియన్)
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: జూన్ 17
- వెబ్‌సైట్: https://rectt.bsf.gov.in

**జూనియర్ రెసిడెంట్లు**

**న్యూఢిల్లీలోని డాక్టర్ రామ్ మనోహర్ లోహియా హాస్పిటల్, అటల్ బిహారీ వాజ్‌పేయ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో రెగ్యులర్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 255
- పోస్టులు: జూనియర్ రెసిడెంట్
- దరఖాస్తు: ఆఫ్‌లైన్‌లో
- చివరితేదీ: జూన్ 5
- వెబ్‌సైట్: https://rmlh.nic.in

**ఎంబీఏ ప్రవేశాలు..**

**ఢిల్లీ టెక్నలాజికల్ యూనివర్సిటీలో 2024-25 విద్యాసంవత్సరానికి కింది కోర్సులో ప్రవేశానికి ప్రకటన విడుదలైంది.**

- కోర్సు: ఎంబీఏ (డేటా సైన్స్ అండ్ అనలిటిక్స్)
- అర్హతలు: కనీసం 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత
- ఎంపిక: షార్ట్‌లిస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: జూన్ 19
- వెబ్‌సైట్: https://dtu.ac.in

**పోటీ పరీక్షల ప్రత్యేకం**

- డీఎస్సీ: సోషల్ స్టడీస్, టెట్ : సైకాలజీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# బిహార్ దుఃఖదాయని అని ఏ నదిని పిలుస్తారు?




31. కింది వాటిలో సరికాని జత ఏది?
1) కజిరంగా జాతీయ పార్కు- అసోం
2) రాజాజీ జాతీయ పార్కు - ఉత్తరాఖండ్
3) సరిస్కా జాతీయ పార్కు-రాజస్థాన్
4) దచిగామ్ జాతీయ పార్కు- ఉత్తరప్రదేశ్

32. రోజ్‌వుడ్ వృక్షం ఏ అరణ్యాల్లో పెరుగుతుంది?
1) ఆకురాల్చే అరణ్యాలు
2) సతత హరిత అరణ్యాలు
3) టైడల్ అరణ్యాలు
4) చిట్టడవులు

33. కింది వాటిలో సరికానిది ఏది?
1) ఎల్‌నినో అనేది ఒక శీతల ప్రవాహం
2) ఇది పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడుతుంది
3) భారతదేశ సంవత్సర సగటు వర్షపాతం 117 సెం.మీ
4) లానినా వల్ల భారత్‌లో వరదలు సంభవిస్తాయి

34. కింది వాటిలో సరైనదేది?
ప్రతిపాదన (A): బ్రహ్మపుత్ర నదిని 'రెడ్ రివర్' అని పిలుస్తారు
కారణం (R) : ఇది అసోం లోయలోని ఎర్రనేలల గుండా ప్రవహిస్తుంది
1) A, R లు నిజం, A కు R సరైన వివరణ
2) A, R లు నిజం, కానీ A కు R సరైన వివరణ కాదు
3) A సరైంది, కానీ R సరైంది కాదు
4) A సరైంది కాదు, R సరైంది

35. బ్రహ్మపుత్ర నది ఏయే రాష్ట్రాల గుండా ప్రవహిస్తుంది?
1) సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్
2) అసోం, సిక్కిం
3) అరుణాచల్ ప్రదేశ్, అసోం
4) అరుణాచల్ ప్రదేశ్, అసోం, సిక్కిం

36. కింది వాటిలో ఏ నదికి 'జాతీయ జల మార్గం-2'ను ప్రకటించారు?
1) గంగా 2) మాండవి
3) గోదావరి 4) బ్రహ్మపుత్ర

37. బ్రహ్మపుత్ర నది అసోంలోని ఏ ప్రాంతంలో మైదానంలోకి ప్రవేశిస్తుంది?
1) దుబ్రి 2) సాదియా
3) జిధోల్ 4) డాఖిన్ షాబాజ్‌పూర్

38. దేశంలో పొడవైన 'భూపెన్ హజారిక' వంతెనను ఏ నదిపై నిర్మించారు?
1) బారక్ 2) మానస్
3) లోహిత్ 3) తీస్తా

39. జతపరచండి.

| నది | జన్మస్థానం |
| --- | --- |
| ఎ. రావి | 1. వెరినాగ్ |
| బి. సట్లెజ్ | 2. బారాలాప్చాలా |
| సి. జీలం | 3. రోహతంగ్ |
| డి. చీనాబ్ | 4. రాకాసి సరస్సు |

1) ఎ-2, బి-3, సి-4, డి- 1
2) ఎ-3, బి-4, సి-1, డి-2
3) ఎ-4, బి-1, సి-2, డి-3
4) ఎ-4, బి-3, సి-2, డి- 1

40. సింధూ నదికి సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
1) లడఖ్, జస్కార్ పర్వత శ్రేణుల మధ్య గుండా ప్రవహిస్తుంది
2) జమ్ముకశ్మీర్‌లోని 'దామ్‌చోక్' వద్ద ప్రవహిస్తుంది
3. భారత్, పాకిస్థాన్, చైనా, నేపాల్ దేశాల గుండా ప్రవహిస్తుంది
4. భారత్‌లో జమ్ముకశ్మీర్ రాష్ట్రం గుండా మాత్రమే ప్రవహిస్తుంది

41. కింది వాటిలో భారతదేశంలో జన్మించని నది ఏది?
1) జీలం 2) చీనాబ్
3) సట్లెజ్ 4) బియాస్

42. సట్లెజ్ నది భారత్‌లో ఏ కనుమ గుండా ప్రవేశిస్తుంది?
1) షిప్కిలా 2) నాథులా
3) రోహతంగ్ 4) జోజిలా

43. కింది వాటిలో బ్రహ్మపుత్ర ఉపనది కానిదేది?
1) మానస్ 2) ష్యోక్
3) సంకోష్ 4) డిక్కూ

44. కింది వాటిలో సరికానిదేది?
1) సిక్కిం రాష్ట్రం నేపాల్, భూటాన్, చైనా దేశాలతో భూ సరిహద్దును కలిగి ఉంది
2) పశ్చిమ బెంగాల్ రాష్ట్రం నేపాల్, భూటాన్, బంగ్లాదేశ్ దేశాలతో భూ సరిహద్దును కలిగి ఉంది
3) అసోం రాష్ట్రం బంగ్లాదేశ్, భూటాన్, నేపాల్ దేశాలతో భూ సరిహద్దును కలిగి ఉంది
4) అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రం భూటాన్, చైనా, మయన్మార్ దేశాలతో భూ సరిహద్దును కలిగి ఉంది

45. కింది వాటిలో సరైనదేది?
ఎ. హిమాద్రి పర్వత శ్రేణి సగటు ఎత్తు 6,100 మీ
బి. మహాభారత్ పర్వత శ్రేణి నేపాల్‌లో విస్తరించి ఉంది
సి. హిమాచల్, శివాలిక్ పర్వత శ్రేణుల మధ్య ఉన్న సన్నని సమద్వైర్ఘ్య లోయలను 'చోస్'లు అని పిలుస్తారు
1) ఎ, బి 2) ఎ, సి
3) బి, సి 4) ఎ,బి, సి

46. జతపరచండి.

| కనుమలు | ప్రదేశాలు |
| --- | --- |
| ఎ. బొమ్మిడిలా | 1. హిమాచల్ ప్రదేశ్ |
| బి. జిప్‌లా | 2. జమ్ముకశ్మీర్ |
| సి. షిప్కిలా | 3. అరుణాచల్ ప్రదేశ్ |
| డి. బనిహల్ | 4. సిక్కిం |

1) ఎ-3, బి-1, సి-4, డి-2
2) ఎ-3, బి-4, సి-1, డి-2
3) ఎ-4, బి-3, సి-1, డి-2
4) ఎ-3, బి-2, సి-4, డి-1

47. కింది వాటిలో సరికానిదేది?
1) లానినా ఒక శీతల ప్రవాహం
2) ఇది హిందూ మహా సముద్రంలో ఏర్పడుతుంది
3) ఎల్‌నినో వల్ల భారత్‌లో కరువులు ఏర్పడతాయి
4) భారత్‌లో శీతాకాలంలో అత్యంత శీతలంగా ఉండే ప్రాంతం- ద్రాస్

48. ప్రాజెక్టు టైగర్ పథకం ఎప్పుడు ప్రారంభమైంది?
1) 1972 2) 1992
3) 1991 4) 1973

49. స్టేట్ ఫారెస్టు రిపోర్టు-2017 ప్రకారం అత్యల్ప అటవీ విస్తీర్ణం ఉన్న రాష్ట్రాలు ఏవి?
1) పంజాబ్, మిజోరం
2) హర్యానా, మిజోరం
3) పంజాబ్, హిమాచల్ ప్రదేశ్
4) హర్యానా, పంజాబ్

50. జతపరచండి.

| జాబితా -1 | జాబితా -2 |
| --- | --- |
| ఎ. ఎర్ర మృత్తికలు | 1. అత్యంత సారవంతమైనవి |
| బి. నల్లరేగడి మృత్తికలు | 2. అతి తక్కువ సారవంతమైనవి |
| సి. ఒండలి మృత్తికలు | 3. సారవంతమైనవి |
| డి. లాటరైట్ మృత్తికలు | 4. తక్కువ సారవంతమైనవి |

1) ఎ-3, బి-4, సి-2, డి-1
2) ఎ-3, బి-4, సి-1, డి-2
3) ఎ-4, బి-3, సి-1, డి-2
4) ఎ-4, బి-3, సి-2, డి-1

51. కింది వాటిలో సరైనదేది?
ఎ. సట్లెజ్ నది షిప్కిలా కనుమ ద్వారా జమ్ముకశ్మీర్‌లోకి ప్రవేశిస్తుంది
బి. బ్రహ్మపుత్ర నది భారత్‌లో అరుణాచల్‌ప్రదేశ్, అసోం రాష్ట్రాల్లో ప్రవహిస్తుంది
సి. జీలం నది శ్రీనగర్ వద్ద ఊలార్ సరస్సును ఏర్పరుస్తుంది
1) ఎ, బి 2) ఎ, సి
3) బి, సి 4) ఎ, బి, సి

52. ప్రతిపాదన (ఎ): దేశంలోనే అతి పొడవైన ప్రాజెక్టు హీరాకుడ్ ప్రాజెక్టు
కారణం (ఆర్): దీని పొడవు సుమారు 3,801 మీ
1) ఎ, ఆర్‌లు నిజం, ఎ కు ఆర్ సరైన వివరణ
2) ఎ, ఆర్‌లు నిజం, ఎ కు ఆర్ సరైన వివరణ కాదు
3) ఎ సరైంది, ఆర్ సరైంది కాదు
4) ఎ సరైంది కాదు, ఆర్ సరైంది

53. కింది వాటిలో సరికానిదేది?
1) భారత్‌లో తేయాకును తొలిసారిగా బాబుబుడాన్ కొండల్లో సాగు చేశారు
2) దేశంలో హరిత విప్లవం ద్వారా అధిక ప్రయోజనం పొందిన పంట-గోధుమ
3) దేశంలో కుంకుమ పువ్వు జమ్ముకశ్మీర్‌లో అత్యధికంగా ఉత్పత్తి అవుతుంది
4) జనుమును పశ్చిమబెంగాల్ అత్యధికంగా ఉత్పత్తి చేస్తుంది

54. కింది వాటిలో సరికానిదేది?
1) అలకనంద, భగీరథి నదులు 'దేవప్రయాగ్' వద్ద కలుస్తాయి
2) అలకనంద, పిండార్ నదులు 'కరణ్ ప్రయాగ్' వద్ద కలుస్తాయి
3) గంగా, యమునా నదులు 'ప్రయాగ్‌రాజ్' వద్ద కలుస్తాయి
4) అలకనంద గంగోత్రి వద్ద జన్మిస్తుంది

55. కింది వాటిలో యమునా నదిలో కలవని నది ఏది?
1) బెట్వా 2) సోన్
3) కెన్ 4) చంబల్

56. 'బిహార్ దుఃఖదాయని' అని ఏ నదిని పిలుస్తారు?
1) గండక్ 2) దామోదర్
3) కోసి 4) బ్రహ్మపుత్ర

57. కింది వాటిలో ఏ నదికి 'తెలివాహ నది' అని పేరుంది?
1) తుంగభద్ర 2) కృష్ణా
3) పెన్నా 4) గోదావరి

58. తూర్పు తీరంలో మహానదికి దక్షిణంగా ఉన్న ప్రధాన నది ఏది?
1) కృష్ణా 2) దామోదర్
3) గోదావరి 4) పెన్నా

59. కింది వాటిలో సరికానిదేది?
1) పొన్నని నది- కేరళ
2) మాండవి నది - మహారాష్ట్ర
3) జువారి నది - గోవా
4) వైగై నది - తమిళనాడు

60. కింది వాటిలో సరికాని జత ఏది?
1) నందన్ కానన్ నేషనల్ పార్కు - ఒడిశా
2) సోనాయ్ రూపాయ్ వన్యమృగ సంరక్షణ కేంద్రం- అసోం
3) నవగావ్ జాతీయ పార్కు- పశ్చిమ బెంగాల్
4) అన్షి జాతీయ పార్కు - కర్ణాటక

61. కింది వాటిని జతపరచండి.

| జాబితా-1 | జాబితా-2 |
| --- | --- |
| ఎ) కునులున్ హిమాలయాలు | 1. ఇండస్, సట్లెజ్ మధ్య |
| బి) నేపాల్ హిమాలయాలు | 2. కాళీ, తీస్తా మధ్య |
| సి) పంజాబ్ హిమాలయాలు | 3. తీస్తా, బ్రహ్మపుత్ర మధ్య |
| డి) అసోం హిమాలయాలు | 4. సట్లెజ్, కాళీ మధ్య |

1) ఎ-3, బి-4, సి-2, డి-1
2) ఎ-3, బి-2, సి-4, డి-1
3) ఎ-4, బి-2, సి-1, డి-3
4) ఎ-4, బి-3, సి-1, డి-2

62. కింది వాటిని జతపరచండి.

| జాబితా- 1 | జాబితా -2 |
| --- | --- |
| ఎ. సిమ్లిపాల్ | 1. ఉత్తరప్రదేశ్ |
| బి. బందీపూర్ | 2. ఒడిశా |
| సి. మానస్ | 3. కర్ణాటక |
| డి. చంద్రప్రభ | 4. అసోం |

1) ఎ-3, బి-4, సి-1, డి-2
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-2, బి-3, సి-4, డి-1
4) ఎ-1, బి-2, సి-3, డి-4

63. జాతీయ పార్కులకు సంబంధించి కింది వాటిలో సరికానిదేది?
1) గిండి జాతీయ పార్కు - తమిళనాడు
2) వ్యాలీ ఆఫ్ ఫ్లవర్స్ జాతీయ పార్కు- ఉత్తరాఖండ్
3) దుద్వా జాతీయ పార్కు - ఉత్తరప్రదేశ్
4) వాల్మీకి జాతీయ పార్కు- ఛత్తీస్‌గఢ్

64. భారత దేశ వన్యప్రాణి సంరక్షణ చట్టాన్ని ఏ సంవత్సరంలో రూపొందించారు?
1) 1954 2) 1964
3) 1972 4) 1986

65. 'నామ్‌దఫా' టైగర్ రిజర్వ్ ఏ రాష్ట్రంలో ఉంది ?
1) అసోం 2) అరుణాచల్ ప్రదేశ్
3) బిహార్ 4) ఒడిశా

66. కింది వాటిని జతపరచండి.

| టైగర్ రిజర్వ్ | రాష్ట్రం |
| --- | --- |
| ఎ. నామేరి | 1. కర్ణాటక |
| బి. కవ్వాల్ | 2. ఛత్తీస్‌గఢ్ |
| సి. ఇంద్రావతి | 3. తెలంగాణ |
| డి. బద్రా | 4. అసోం |

1) ఎ-2, బి-3, సి-1, డి-2
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-1, బి-3, సి-4, డి-1
4) ఎ-2, బి-4, సి-1, డి-2

67. రోహిలా జాతీయ పార్కు ఏ రాష్ట్రంలో ఉంది?
1) ఉత్తరాఖండ్
2) హిమాచల్ ప్రదేశ్
3) ఉత్తరప్రదేశ్ 4) రాజస్థాన్

68. 'గరమ్ పానీ' శాంక్చుయరీ ఏ రాష్ట్రంలో ఉంది?
1) రాజస్థాన్ 2) మధ్యప్రదేశ్
3) ఉత్తరప్రదేశ్ 4) అసోం

69. కింది వాటిలో రాజస్థాన్‌కు చెందని వన్యమృగ సంరక్షణ కేంద్రం ఏది?
1) సరిస్కా 2) రామ్‌గఢ్ బందీ
3) తీర్థాన్ 4) ఫల్వారీ

70. వన్యమృగ సంరక్షణ కేంద్రాలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) భీమబంద్ - బిహార్
2) దచిగామ్- జమ్ముకశ్మీర్
3) హజారీబాగ్- జార్ఖండ్
4) దండేలి - ఒడిశా

**జవాబులు**

| | | | |
| --- | --- | --- | --- |
| 31. 4 | 32. 2 | 33. 1 | 34. 1 |
| 35. 3 | 36. 4 | 37. 2 | 38. 3 |
| 39. 2 | 40. 3 | 41. 3 | 42. 1 |
| 43. 2 | 44. 3 | 45. 1 | 46. 2 |
| 47. 2 | 48. 4 | 49. 4 | 50. 3 |
| 51. 3 | 52. 3 | 53. 1 | 54. 4 |
| 55. 2 | 56. 3 | 57. 4 | 58. 3 |
| 59. 2 | 60. 3 | 61. 3 | 62. 3 |
| 63. 4 | 64. 3 | 65. 2 | 66. 2 |
| 67. 2 | 68. 4 | 69. 3 | 70. 4 |

టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్